# ధర్మముతో కూడుకున్న సాంప్రదాయములు మీకు తెలుసా?

సాంప్రదాయములు తెలిస్తే మాట్లాడండి అని చినజియార్ స్వామి చెప్పడము వలన ఇతరులకు సాంప్రదాయములు తెలియవనేది తన ఉద్దేశము. సాంప్రదాయమంటే ఏమిటో తెలుసా? అని మేము తిరుగు ప్రశ్న వేయుచున్నాము. రామానుజా సాంప్రదాయముపై అవగాహన కల్గినవారు మాత్రమే తిరుమల తిరుపతి పూజా విధానముపై మాట్లాడడము సబబుగా ఉంటుందనడము సమంజసనమైన మాటే కాదంటున్నాము. వెంకటేశ్వరస్వామికి రామానుజ సాంప్రదాయములనే ఎందుకు అమలు చేయాలని ప్రశ్నించుచున్నాము. నామాల దేవుని ఆలయములు కృతయుగములోనే తయారయినవి కాగ ఆనాడే గొప్ప సాంప్రదాయములు పూజావిధానము లుండగ 11వ శతాబ్దపు రామానుజాచార్యుల సాంప్రదాయములు మధ్యలో పానకములో పుడకలాగ అడ్డము రావడము అనాచారము కాదా! సాంప్రదాయములు తెలిస్తే మాట్లాడండి అను చినజియార్‌స్వామికి నిన్న మొన్నటి కల్పిత విధానములు తప్ప పూర్వము కృతయుగములోనే ఆలయ నిర్మాణములు అందులోని ఆరాధన విధానములకు సంబంధించిన సాంప్రదాయములు తెలుసునా? అని ప్రశ్నిస్తున్నాము. దేవుని ఆలయములను ప్రజలకు జ్ఞాన ప్రబోధితముగ కృతయుగములోనే ఆనాటి పెద్దలు తయారుచేయగా ఏమాత్రము జ్ఞాన సందేశాన్నివ్వని వైఖానస ఆగమ సంప్రదాయమును మధ్యలో తెచ్చి ఆలయములకు అంటగట్టడము జ్ఞానము తెలిసినవారు చేసేపనేనా? పీఠము వేసుకొన్నవాళ్లందరు పీఠాధిపతులు కారని హేళనగ మాట్లాడడము చినజియార్‌కు తగునా? పుణాది వేరు, గోడ వేరు. క్రింద పుణాది దానిమీద గోడ ఉండును. ఆ విధముగనే సిద్ధాంతమును ప్రతిపాధించిన వారు పీఠాధిపతి క్రింద పుణాదిలాంటివారు. ఆ సిద్ధాంతమును బయటి లోకములో ప్రచారము చేయువాడు బోధకుడు పైన గోడలాంటివారు. దీని ప్రకారము అద్వైత సిద్ధాంతి ఆది శంకరాచార్యులు, విశిష్ట ద్వైత సిద్ధాంతి రామానుజాచార్యులు పీఠాధిపతులగుదురు. నేడు వారు నిర్జీవులు. నేడు త్రైత సిద్ధాంతమును ప్రతిపాదించిన సజీవులైన పీఠాధిపతి దేశము మొత్తము మీద ఒక్కడే గలడు. ఒక బోధకుడు పీఠాధిపతులను గూర్చి హేళనగ మాట్లాడడము తాము సర్వజ్ఞులనడము మంచిదికాదు. మీ సర్వజ్ఞత ఏమిటో 98 వేల మందికి వైద్య శిభిరాలు నిర్వహించామన్నపుడే తెలిసింది. మీరు చేయవలసినవి వైద్యశిభిరాలు కాదు జ్ఞానబోధ శిభిరాలు. దేవుడు వేదాలకు అతీతుడు అటువంటి దేవున్ని గురించిన ధర్మములను వైఖానస ఆగమమునకు అంటగట్టవచ్చునా? తమ ముఖాన నామము, నెత్తిన జుట్టు యొక్క ఉద్దేశమేమిటో, ఆనాడు రాముడు పెట్టిన నామమునకు, కృష్ణుడు పెట్టిన నెమలి ఫించమునకు సాంప్రదాయ బద్ధమైన ఉద్దేశమేమిటో తెలుపగలరా? తిరుమలలో ఆలయ సాంప్రదాయమునకు ఏమాత్రము సంబంధము లేని వేయికాళ్ళ మండపము ఏ ధర్మము యొక్క ఆధారముతో అక్కడే పునర్మించాలంటున్నారు. ఆధరణకు నోచుకోని పూజలే జరుగని ఎన్నో వైష్ణవ దేవాలయములుండగ అక్కడ కనిపించని ఆగమశాస్త్రము ఒక్క తిరుమలలోనే కనిపించిందా? శాస్త్ర అవగాహన లేకుండ ఆగమమును శాస్త్రమనవచ్చునా? ధర్మమును గురించి అవగాహన లేని మాటలు చెప్పుటకంటే దాని వివరమును ప్రజలకు వివరించితే మంచిది. ప్రజలను జ్ఞాన పరులుగ మార్చని ఆలయసాంప్రదాయములు నిరర్థకమని తెలియాలి.

ఇట్లు

ఇందూ ధర్మప్రదాత,

సంచలనాత్మక రచయిత, త్రైత సిద్ధాంత ఆదికర్త

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**